
రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



# ప్రత్యేక రాష్ట్ర సాధనకు కెసిఆర్ ఆమరణ దీక్షే మార్గం వేసింది

**షాద్‌నగర్, నవంబరు 26, ప్రభాతవార్త :** 2009లో ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారని, ఆ నిరసన దీక్షనే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సూచించిందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్షా దివాస్ సన్నాహక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ నవంబర్ 29న దీక్షా దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను అడ్డుకునేందుకు అప్పటి పాలకులు అడుగడుగునా అడ్డుపడ్డారని, సమైక్యవాదుల కుట్రలను ఎప్పటికప్పుడు భగ్నం చేస్తూ స్వరాష్ట్రాన్ని సాధించుకునే అంతవరకు ఆయన ఉద్యమించిన తీరు ఎప్పటికీ ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు. స్వరాష్ట్ర ఏర్పాటు అనంతరం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, సకలజనులకు సంక్షేమ పథకాలు అందాయని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో కేసీఆర్ ది ప్రముఖ పాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, కార్తిక్ రెడ్డి తదితరులు, మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

---

**వికారాబాధ**

# ఏలికా మేలుకో!



*వేగంగా సాగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు పల్లెల్లో రాజకీయ వేడిని పెంచుతున్నాయి. అన్ని పార్టీల నేతలు అప్రమత్తమై దీటైన అభ్యర్థుల వేటలో మునిగిపోయారు.*

*అత్యధిక పాలకవర్గాలను చేజిక్కించుకోవటానికి అటు అధికారపార్టీ, ఇటు బిఆర్ఎస్ వ్యూహరచనలు చేస్తున్నాయి.*

*మరోవైపు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చెప్పుకుంటూ ఓటర్ల వద్దకు వెళ్లటానికి రంగం సిద్ధం చేసుకుంటుండగా... గత పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ చేసిన ప్రగతి మంత్రాన్ని జనం వద్ద జపించటానికి సన్నాహమవుతోంది. మరోవైపు ఒకరిపై ఒకరు సంధించుకునే విమర్శనాస్త్రాలకు ఈరెండు పార్టీలతోపాటు బిజెపి కూడా పదునుపెడుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల వేళ తమ పబ్బం గడుపుకోవటానికి పాలక, ప్రతిపక్షాల నేతలు గుప్పించిన హామీల జాబితాను ఓటర్లు గుర్తుతెచ్చుకుంటున్నారు.*

*ఓట్లు అడగటానికి వచ్చే నేతలను నిలదీయటానికి సమాయత్తమవుతున్నారు.*

*ఈ నేపథ్యంలో వికారబాద్ జిల్లా ప్రజల బాధలపై 'వార్త' ప్రత్యేక కథనం..*

**వెనుకబాటులో తాండూరు, వికారాబాద్, పరిగి నియోజకవర్గాలు**

**దశాబ్దాలుగా అమలుకు నోచుకోని హామీలు**

**గ్రామీణ విశ్వవిద్యాలయం కోసం నిరీక్షణ**

**నానుతున్న నవోదయ ప్రతిపాదన**

**25 ఏళ్ల క్రితం ఓ వెలుగు వెలిగిన లఘు పరిశ్రమలు**

**నేడు ఉనికిని కోల్పోవడంతో చెరకు రైతుల అగచాట్లు**

**సంగారెడ్డి, బీదర్, జహీరాబాద్, యాద్గిర్, కొత్తకోట ఫ్యాక్టరీలకు తరలింపు**

**గిట్టుబాటు ధరలు లభించక రైతులకు తీవ్ర నష్టం**

**జిల్లాలో నీటి వసతులు పుష్కలం**

**రైతుల సహకారంతో చెరకు ఫ్యాక్టరీ ఏర్పాటుకు డిమాండ్**

**రైల్వేమార్గం అనుకూలంగా ఉన్నా వేళకు రాని ట్రైన్లు**

**ఎంఎంటీఎస్‌ను తాండూరు వరకు పొడిగించాలని 20 ఏళ్లుగా డిమాండ్**

**ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టులు లేక ప్రయాణికుల అవస్థలు**

**మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రానికి సరైన రవాణా వ్యవస్థ లేక అగచాట్లు**

**వికారాబాద్‌లో కార్యరూపం దాల్చని అవుటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదనలు**

**పంచాయతీ ఎన్నికల వేళ పాలకుల వద్ద ఏకరువు పెట్టటానికి ఓటరన్న సమాయత్తం**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లాలోని కొడంగల్ మినహాయించి మిగిలిన మూడు నియోజక వర్గాలలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీల ఏర్పాటుకు తాండూరు, వికారాబాద్, పరిగి ప్రాంతాలు అనుకూలంగా ఉన్నా జిల్లాకు చెందిన సిఎం రేవంత రెడ్డి ఎలాంటి ప్రకటన చేయలేకపోయారు. ఇప్పటికే కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో ఇంజనీరింగ్ కాలేజీ ప్రారంభించారు. కోస్గి ప్రస్తుతం నారాయణపేట జిల్లాలో కొనసాగుతోంది. దానివల్ల వికారాబాద్ జిల్లాకు పెద్దగా ఒరిగిందేమీ లేదని విద్యావంతులు అంటున్నారు. ఈ ప్రాంత విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసించేందుకు ఇప్పటికీ ప్రైవేటు కాలేజీల్లో వేలాది రూపాయల ఫీజులు చెల్లిస్తున్నారు. వికారాబాద్‌లో గ్రామీణ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని గతంలో వైయస్ రాజశేఖరరెడ్డి హామీ ఇచ్చారు. అప్పట్లో మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, ప్రస్తుత స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కూడా ఎన్నికల హామీ ఇచ్చారు. సీఎం జోక్యం చేసుకుని గ్రామీణ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. జిల్లాలో నవోదయ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు అంశం కూడా చాలా రోజులుగా నానుతోంది. ప్రస్తుతం గురుకుల స్కూళ్లు ఉండటం వల్ల నవోదయను విస్మరించారని అనుకుంటున్నారు. పారిశ్రామికంగా కూడా వికారాబాద్ చాలా వెనకబాటుకు గురవుతోంది. రైతులకు మేలు చేసేందుకు ఈ ప్రాంతంలో భారీ చెరుకు ఫ్యాక్టరీని




ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. 25 ఏళ్ల క్రితం వరకు మర్పల్లి, మోమిన్‌పేట, తొర్మామిడి తదితర ప్రాంతాలలో లఘు పరిశ్రమలు ఉన్నాయి. ఇప్పుడవి ఉనికిని కోల్పోవడంతో చెరుకు రైతులు సంగారెడ్డి, బీదర్, జహీరాబాద్, యాద్గిర్, కొత్తకోట ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారు. అక్కడ ధరలు గిట్టుబాటు లభించక రైతులు చితికిపోతున్నారు. ఈ జిల్లాలో నీటి వసతులు పుష్కలంగా ఉన్నందున రైతుల సహకారంతో చెరుకు ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. దీంతో పాటు కాలుష్య రహిత పరిశ్రమల స్థాపన ఎంతో అవసరం ఉంది. స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలని అంటున్నారు. ప్రస్తుతం తాండూరులో ఉన్న సిమెంట్ కర్మాగారాలలో స్థానికులు ఉద్యోగావకాశాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిశ్రమల కాలుష్యం అరికట్టి వాటి ద్వారా సీఎస్ఆర్ నిధులతో స్థానిక సంస్థలను అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. నాపరాయి, సుద్ధ, ఎర్రమట్టి వంటి ఖనిజాలకు అనుబంధంగా పరిశ్రమలను, శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని అంటున్నారు.

మిగతా 2లో

---

**ఏళ్ల తరబడి పాఠాలు చెబుతున్నా..**

# టెట్ పరీక్షా!

**ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్**

**ఎంపి ఈటల రాజేందర్‌కు వినతిపత్రం**

**సీనియర్ టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి**

**కేంద్రం దృష్టికి తీసుకువెళ్తా: ఎంపి ఈటల రాజేందర్**


ఈటలకు వినతిపత్రం అందజేస్తున్న టిపియుఎస్ నేతలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 26, ప్రభాతవార్త:** ఏళ్ల తరబడిగా ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ఇపుడు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్ పరీక్ష) రాయాలని అనటం ఎంత వరకు సబబు అని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో మాట్లాడాలని కోరుతూ వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్‌ను కలిసి వినతి పత్రాలను అందజేసి మొర పెట్టుకున్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఉండేలా చూడాలని శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో మాట్లాడాలని టిపియుఎస్ రాష్ట్ర కార్యదర్శి గడప నవీన్‌తో పాటు పలువురు

మిగతా 2లో

---

# నేటి నుంచి నామినేషన్ల సందడి


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త :** జిల్లాలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల ను పారదర్శకంగా, స్వేచ్ఛా యుత వాతావరణంలో నిర్వహించేం దుకు ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. బుధవారం ఐడిఓసి వీడియో కాన్ఫరె న్సు హాలు నందు నోడల్ అధికారులు, ఎంపీడీఓలు, తహసిల్దార్లతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 25న విడుదల అయినందున, 25 నుంచి డిసెంబర్ 17 వరకు ఎన్నికల కోడ్, నిబంధనలు అమల్లోకి వచ్చినం దున ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిందన్నారు. జిల్లాలో మూడు విడతలలో ఎన్నికలు జరుగ ను న్నాయని, మొదటి విడతలో 8 మండలాలలో 262 గ్రామ పంచాయతీలు, 2198 వార్డులు, 2198 పోలింగ్ స్టేష న్లు ఉన్నాయని, గురువారం నుండి నామినేష న్లు మొదలు పెట్టాలని అధికారులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ను తొలగిన న్లు గెజిట్ జారి అయిందని తెలిపారు. అధికారులకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలు, ఫ్లయిం గ్ స్క్వాడ్, సర్వేలేయన్స్ టీంల ఏర్పాటు చెయడం జరిగిందని పేర్కొ న్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరికి సమానంగా వర్తిస్తుందని సూచించారు. నామినేష న్లు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తీసుకోవాలని, ఎక్కడ ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా స్తానిక పోలీస్ సిబ్బందితో సమన్వయ పరుచుకొని సజావుగా జరిగేలా చూడాలన్నారు. పౌరులు ఎవరైనా ఎన్నికలపై తమ సందేహాలు నివృత్తి చేసుకోవడానికి 8416235291 హెల్ప్ లైన్ 24/7 అందుబాటులో ఉంటుందని అన్నారు. కలెకరేట్ కార్యాలయంలో 084162 35291 కంట్రోల్ రూం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. మండలాల వారిగా అధికారులతో ఎన్ని క్లస్టర్‌లు ఉన్నాయి, నామినేషన్ల ఏర్పాట్ల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్‌పి స్నేహ మెహ్రా మాట్లాడుతూ ఎన్నికల నియమావళి పై అవగాహనా కలిగి ఉండాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్,

**ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 వరకు**

**వచ్చేనెల 17 వరకు ఎన్నికల కోడ్**

**ఉల్లంఘనులు ఎవరైనా సహించేదిలేదు**

**మొదటి విడతలో 262 పంచాయతీలు, 2,198 వార్డులకు పోలింగ్**

**ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి -జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్**

మిగతా 2లో

---

**నామినేషన్‌కు**

# ఇవి తప్పనిసరి

**కొత్తగా తెరిచిన బ్యాంకు అకౌంటు - డిపాజిట్ అమోంటు జమ**

**కుల ధ్రువీకరణ పత్రం - ఓటర్ కార్డు, ఆధార్, పాన్ కార్డు పత్రాలు**

**29గ్రామ పంచాయతీలకు 9 క్లస్టర్లు ఏర్పాటు**


పంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

**కేశంపేట, నవంబరు 26, ప్రభాతవార్త :** ఈనెల 27 నుంచి ఎన్నికల ప్రక్రియ మొదలవనుంది. కేశంపేట మండలంలో మొదటి విడతలో ఎన్నికలు నిర్వహించనున్నందున ఎలక్షన్ సిబ్బంది, రిటర్నింగ్ అధికారులు జోనల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో బుధవారం కేశంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో 29గ్రామ పంచాయతీలకు గాను 9 క్లస్టర్లను ఏర్పాటు చేశామని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలలో పోటీచేసే అభ్యర్థులు

మిగతా 2లో

---

**వికారాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త :** నూతనంగా వచ్చిన జిల్లా ఎస్పీ స్నేహామెహ్రా అక్రమార్కులకు దడ పుట్టిస్తున్నారు. తనదైన శైలిలో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖలోని అధికారులను, సిబ్బందిని పరుగులు పెట్టిస్తున్నారు. అసాంఘిక కార్యక్రమాలు, అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టి క్రింది స్థాయి అధికారులతో మెరుపు దాడులు చేయించి అక్రమార్కులకు నిద్ర లేకుండా చేస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఇసుక, ఎర్రమట్టి, ఎర్ర రాయి అక్రమ రవాణా ను అరికట్టేందుకు




**టాస్క్ ఫోర్స్ అధికారులతో మెరుపు దాడులు**

**నాలుగు రోజుల్లో 20 వాహనాల వరకూ సీజ్**

**నిరంతరం నిఘా ఉంటుందని హెచ్చరిక**


సీజ్ చేసిన అక్రమ ఇసుక లారీ

**అక్రమార్కులకు దడపుట్టిస్తున్న ఎస్‌పి**

క్రిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు, జిల్లా టాస్క్ ఫోర్స్ ప్రత్యేక బృందాలు జిల్లావ్యాప్తంగా అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాయి. ప్రభుత్వ అ నుమతులు లేకుండా సహజ వనరుల సంపదను తరలిస్తున్న వారిపై నిఘా పెంచి, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించాయి. గత నాలుగు రోజులలో జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు 6 ఇసుక ట్రాక్టర్ల ు, 2 ఎర్రమట్టి టిప్పర్‌ల ు, ఒకటి ఎర్రరాయి లారీ, జేసిబి తో కలిపి మొత్తం 10 వాహనాల ు పట్టుకుని సీజ్ చేసి నిందితులపైనా కేసులు నమోదు చేశారు. బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న 5 ట్రాక్టర్ల ు, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గిరిగేట్‌పల్లి గ్రామంలో అ నుమతి లేకుండా ఎర్రమట్టిని తరలిస్తున్న 2 టిప్పర్ లారీల ు, ఒక జేసీబీ, తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇసుక ట్రాక్టర్ , యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రరాయి తరలిస్తున్న లారీని సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. అక్రమ రవాణా వలన ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడమే కాక, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకో వడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ఈ దాడులు నిరంతరం కొనసాగుతాయని, ఎక్కడైనా అక్రమ రవాణా జరిగిన, అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులకు, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

---

# వివాహిత ఆత్మహత్య

**ధారూరు, నవంబర్ 26 ప్రభాతవార్త:** ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ధారూర్ మండల పరిధిలోని గడ్డ మీది గంగారం గ్రామానికి చెందిన గంజి శిరీష (21)కు పరిగి మండలం మణిమన్‌గూడా చెందిన శివలింగంతో వివాహం జరిగింది. వీరి కాపురం సజావుగానే సాగింది. ఈనెల 24న శివలింగం శిరీషతో గొడవ పడి పుట్టింటికి వచ్చి ఎవరికీ చెప్పకుండా వదిలేసి వెళ్లాడు. మనస్థాపానికి చెందిన శిరీష తల్లిదండ్రులకు ఏం చెప్పలేదు. మంగళవారం శిరీషకు ఇంట్లో వదిలేసి రోజువారీగా కూలి పనికి వారి తల్లిదండ్రులు వెళ్లారు. తిరిగి సాయంత్రం వచ్చి చూడగా శిరీష ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. భర్త పెట్టిన వేధింపులకు భరించలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని తల్లి గంజి మల్లమ్మ ధారూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సున్నం రాఘవేందర్ తెలిపారు.

---

# రహస్య మంతనాల జోరు

**ఫామ్ హౌస్‌లు, మామిడి తోటలు, వెంచర్లే వేదిక**



**పంచాయతీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ షురూ**

**నందిగామ, నవంబర్ 26 ప్రభాతవార్త:** నందిగామ మండలంలోని ఆయాగ్రామాల్లో ఓట్ల పండగ జాతర మొదలైంది. నందిగామ మండలంలో 19 గ్రామ పంచా యతీలు ఉండగా ఇందులో 170 వార్డులు ఉన్నాయి. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన ఆశావాహులు ఎన్నికల ప్రకటనతో కాస్త కుదుటపడ్డారు. ఉదయం మొదలు ఆయా పార్టీల నాయకులు రహస్య మంతనాలో మునిగిపోయారు. ఫామ్ హౌస్ లు, మామిడి తోటలు, వెంచర్లు వేదికగా ఎంచుకొని అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో నిమగ్నమయ్యారు. సర్పంచులుగా వార్డు మెంబర్లుగా పోటీ చేసే వ్యక్తులు తమ తమ కుల, ఆదాయ సమకూర్చుకోవడం తోపాటు ఇంటి టాక్స్‌లు, కరెంట్ బిల్లులు కట్టుకునే ప్రయత్నంలో పడ్డారు. ఎన్నికల కోలహాలతో ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.

---

# రాజ్యాంగాన్ని కాపాడతాం

## కలెక్టరేట్ సిబ్బందితో అధికారుల ప్రతిజ్ఞ


ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 26, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలు పాల్గొని వారితో పాటు పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాల్గొన్న అందరు ప్రతిజ్ఞ చేశారు. భారత ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక

మిగతా 2లో

# ఏలికా మేలుకో

(మొదటి పేజీ తరువాయి)

రవాణాపరమైన సమస్యలు కూడా జిల్లా వాసులు నిత్యం ఎదుర్కొంటున్నారు. రైల్వేమార్గం అనుకూలంగా ఉన్నా వేళకు ట్రైన్లు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సరిపడా ప్యాసెంజరు రైళ్ల లేక, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో సీట్లు లేక సతమతం అవుతున్నారు. ఎంఎంటీఎస్ రైలును తాండూరు వరకు పొడగిస్తే మెరుగైన రవాణా సేవలు అందించవచ్చని అంటున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి ముంబాయి వెళ్లే ఈ మార్గం పూర్తిగా విద్యుదీకరణ చేయడం వల్ల ఎంఎంటీఎస్ రైళ్లు నడిపేందుకు సులువుగా ఉంది. గత ఇరవై ఏళ్లుగా ప్రతిపాదనలకే పరిమితమైన ఎంఎంటీఎస్‌ను లింగంపల్లి నుంచి తాండూరు వరకు పొడగించాలని కోరుతున్నారు. ఈ ప్రాజెక్టు పొడగించాలంటే రాష్ట్ర ప్రభుత్వం కూడా 25 శాతం వాటా కింద ఖర్చు పెట్టాల్సి ఉంటుందని అంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామని ఎంపీ విశ్వేశ్వరరెడ్డి పలుమార్లు చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకుంటే ఐదారు నెలల్లో ఎంఎంటీఎస్ పట్టాలపై పరిగెత్తిం చవచ్చని అంటున్నారు. ఇంకా పలు రైల్వేస్టేషన్లలో ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టులు లేక ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. జిల్లా కేంద్రానికి సరైన రోడ్డు మార్గం లేక ఇబ్బందులు తప్పడం లేదు. వికారాబాద్‌లో అవుటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తామన్న ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. ఈ పట్టణం చుట్టూ రైల్వే లైన్లు ఉండటం వల్ల ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. తాండూరు మార్గం, రామయ్యగూడ మార్గాలకు క్రాసింగ్‌లు ఉన్నాయి. వీటివల్ల తరచూ అసౌకర్యం ఏర్పడుతోంది. పట్టణం కూడా పూర్తిస్థాయిలో విస్తరణ సాధ్యం కావడం లేదు. పట్టణానికి ఐదారు కిలోమీటర్ల దూరం నుంచే అవుటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తే హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లేందుకు సౌకర్యవంతంగా మారుతుంది. ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి సరైన రోడ్డు, రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## నేటి నుంచి నామినేషన్ల సందడి

(మొదటి పేజీ తరువాయి)

స్టాటిస్టిక్ సర్వేలె న్సులు లోకల్ అధికారులతో సమన్వయ పరుచుకొని ఎన్నికలు సజావుగా జరిగేల చూడాలన్నారు. అక్రమంగా డబ్బు, మద్యం సరఫరా, ప్రలోభాలు, బహుమతులు ఇవ్వడం వంటి వాటిని పకడ్బందీగా నియంత్రించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఏళ్లతరబడి పాఠాలు చెబుతున్నా టెట్ పరీక్షలా?

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధ్యాయ సంఘ నాయకులు కలిసి కోరారు. బుధవారం మేడ్చల్ జిల్లాలోని ఎంపి ఈటల రాజేందర్ నివాసంకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి గడప నవీన్‌తో పాటు పలువురు ఉపాధ్యాయ నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేసి కోరారు. ఇన్ సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఉండేలా పార్లమెంట్ సమావేశంలో ఉపాధ్యాయుల పక్షాన మాట్లాడి సమస్యను పరిష్కరించాలని వారు ఎంపి ఈటల రాజేందర్‌ను కలిసి కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏళ్ల తరబడిగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను అర్హత కోసం టెట్ పరీక్షలు రాయాలని అనటం ఎంత వరకు సబబు అని పార్లమెంట్‌లో చట్ట సవరణ చేసేలా మాట్లాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గడప నవీన్, జిల్లా అధ్యక్షులు మోడిగారి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, జిల్లా సంఘటన కార్యదర్శి గోపాల్,సురేందర్, వెంకటేశ్, మహేందర్, శ్రీనివాస్‌రావు, తిరుపతి, సుధీర్, వెంకటరమణ, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

**సీనియర్ టీచర్ల ఉద్యోగాలకు రక్షణ కల్పించాలి**

టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఎస్‌టిఎఫ్ఐ పిలుపులో భాగంగ టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌ను కలిసి పార్లమెంట్‌లో చట్టసవరణ చేసేలా సీనియర్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇచ్చేలా టీచర్ల ఉద్యోగాలకు రక్షణ కల్పించేలా పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో మాట్లాడాలని కోరుతూ వారు వినతిపత్రాన్ని అందజేశారు. బుధవారం ఎంపి నివాసంకు వెళ్లి ఆయనకు టిఎస్‌యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు వినతిపత్రాన్ని అందజేసి ఉపాధ్యాయులకు ఉద్యోగ రక్షణ కల్పించాలని కోరారు. దీనికి ఎంపి ఈటల రాజేందర్ స్పందించి మాట్లాడుతూ ఇరవై,ముప్పై సంవత్సరాల సర్వీస్ చేశాక ఇపుడు ఉపాధ్యాయ అర్హత పరీక్ష రాయాలని అనటం అర్థరహితమని,కేంద్ర ప్రభుత్వంతో చర్చించి మినహాయింపు కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు ఉపాధ్యాయ సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి, టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్షులు చావ రవి, టిఎస్‌యుటిఎఫ్ కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయ సంఘ సీనియర్ నాయకులు పి.మాణిక్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శిలు కె.జయసింహారెడ్డి, ఎం.మదన్‌రెడ్డి, జిల్లా నాయకులు మహిపాల్‌రెడ్డి, కుమారస్వామి, పురుషోత్తమ్, శ్రీనివాస్, కుమార్, స్వప్న, బంటు రాజు, హరేరామ్, సంతోష్, మల్లేశప్ప తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్‌కు ఇవి తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

గురువారం నుండి ఈ నెల 29 వరకు మాత్రమే నామినేషన్‌లు దాఖలు చేయాలని తెలిపారు. కేశంపేట క్లస్టర్లో కేశంపేట, సుందరా పురం, చౌలపల్లి: కొత్తపేట క్లస్టర్‌లో కొత్తపేట, సంతాపూర్ కొనయపల్లి, నిర్దావెల్లి క్లస్టర్లో నిర్దవెల్లి, లేమామిడి, బొదునంపల్లి, తొమ్మిది రేకుల క్లస్టర్‌లో తొమ్మిది రేకుల, కాకునూర్, లింగంధన, సంగెం క్లస్టర్లో సంగెం ఎక్లాస్ ఖాన్ పేట, పుట్నోనిగూడ, అల్వాల్ క్లస్టర్లో అల్వాల్,పాటిగడ్డ, మంగళ్ గూడా, ఇప్పలపల్లి క్లస్టర్లో ఇప్పలపల్లి దేవుని గుడి తండా పోమల్ పల్లి, పాపిరెడ్డి గూడ క్లస్టర్లో పాపిరెడ్డి గూడ, తుర్పు గడ్డ తండా, దత్తాయపల్లి, వేముల నర్వ క్లస్టర్లో వేముల నర్వ చింతకుంట పల్లి, కొండారెడ్డి పల్లి లలో ఆయా గ్రామాలకు చెందిన సర్పంచి, వార్డు మెంబర్ల అభ్యర్థులు నామినేషన్లు వేయాలని ఎంపీడీవో తెలిపారు. పోటీ చేసే అభ్యర్థులకు కొత్తగా తెరిచిన అకౌంటు బ్యాంకులో గాని, పోస్ట్ ఆఫీస్‌లో గాని తెరిచిన అకౌంట్ ఉండాలని చెప్పారు. డిపాజిట్ అమోంటు జమ చేసి ఉండాలన్నారు. అభ్యర్థి యొక్క క్యాస్ట్ సర్టిఫికెట్ ఉండాలని, ఓటర్ కార్డు పోటీ చేసే అభ్యర్థిది, ప్రతిపాదించిన అభ్యర్థిది తీసుకురావాలని సూచించారు. ఆధార్ కార్డు పాన్ కార్డు మొబైల్ నెంబర్‌ను జతపరిచి నామినేషన్ వేసే క్లస్టర్ దగ్గరికి తీసుకురావాలని తెలిపారు. సమావేశంలో తాసిల్దార్ రాజేందర్ రెడ్డి, సిఐ నరహరి, ఎస్ఐ రాజ్ కుమార్, ఎంఈఓ చంద్రశేఖర్, ఎంపీఓ కిష్టయ్య. అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడతాం

(మొదటి పేజీ తరువాయి)

సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవటానికి పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వాతంత్ర్యాన్ని, స్థితిగతుల్లోనూ అవకాశాల్లోనూ సమానత్వాన్ని చేకూర్చడానికి అందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైఖ్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించటానికి మన రాజ్యాంగ పరిషత్ 1949, నవంబరు 26వ తేదీన రాజ్యాంగ పరిషత్‌లో తీర్మానం చేసుకుని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం అని కలెక్టరేట్ జిల్లా అధికారులతో, సిబ్బందితో వారు పాల్గొని ప్రతిజ్ఞ చేయించారు.

## యువకుడిపై పోక్సో కేసు నమోదు

**ఫిలింనగర్, నవంబర్ 26, ప్రభాతవార్త:** ప్రేమ, పెళ్లి పేరుతో మోసం చేసి యువతిపై లైంగిక దాడికి పాల్పడిన యువకుడిపై ఫిలింనగర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. ఫిలింనగర్ పోలీసుల కథనం ప్రకారం... ఫిలింనగర్ ప్రాంతానికి చెందిన సూరపల్లి రాజేష్ (23) వాటర్ క్యాన్స్ సప్లై చేస్తాడు. అదే ప్రాంతంలో నివసించే ఒక యువ తి(19)తో రెండేళ్ల క్రితం పరిచయం పెంచుకొన్నాడు. అది కాస్త ప్రేమ గా దారి తీసింది. ఈ క్రమంలోనే రాజేష్ రెండేళ్ల క్రితం యువతి మై నర్‌గా ఉన్న సమయంలో గదిలోకి తీసుకెళ్లి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక గర్భం దాల్చడంతో ఆమెకు గర్భవిచ్ఛిత్తి చేయిం చాడు. అనంతరం పెళ్లి చేసుకుంటానంటూ బాలికను నమ్మించి పలు మార్లు బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఇటీవల యువతి పెళ్లి విషయం ప్రస్తావించగా రాజేష్ ముఖం చాటేశాడు. ఈ మేరకు యు వతి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు రాజేష్‌పై పోక్సోతో పాటు పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బిల్డర్ ప్రయోజనం కోసం నిబంధనలకు పాతర

**అమ్మేముందు చూపించిన లేఅవుట్‌లో మార్పులు**

**రోడ్డు స్థలాన్ని ప్లాట్‌గా విక్రయానికి సన్నాహాలు**

**ప్రవేశద్వారం గేట్ మూసివేతపై సాకేత్ భూసత్వ నివాసితల నిరసన**

**తమ హక్కులకు అన్యాయం జరిగితే హైడ్రాను ఆశ్రయిస్తామని హెచ్చరిక**



నివాసితుల ధర్నా దృశ్యం

**మేడ్చల్, నవంబరు 26, ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సాకేత్ ప్రణామం అపార్ట్మెంట్‌లో తూర్పు గేటు మూసివేతతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేశారు. ఫ్లాట్లు కొనుగోలు చేసిన సమయంలో బిల్డర్ స్వయంగా చూపించిన రోడ్డు, ప్రవేశద్వారంగా పేర్కొన్న ఈస్ట్ గేట్‌ను ప్రస్తుతం మూసివేసి, ఆ రోడ్డు స్థలాన్ని ప్లాట్‌గా మార్చి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. సాకేత్ భూసత్వ కార్యాలయం వద్ద 300 మందికి పైగా బుధవారం ధర్నా నిర్వహించారు. బిల్డర్ నిర్ణయం పూర్తిగా పూర్తిగా నిబంధనలకు వ్యతిరేకమని నిరసన వ్యక్తంచేశారు. సాకేత్ ప్రణామం సొసైటీ కార్యదర్శి వల్లభేంద్ర రెడ్డి మాట్లాడుతూ లేఅవుట్‌లో చూపిన అపార్ట్మెంట్‌కు ప్రధాన ఈస్ట్ గేట్‌ను మూసివేయాలనడం తమ హక్కులపై నేరుగా దాడి చేసినట్టేనని వ్యాఖ్యానించారు. ఏ, బీ బ్లాక్‌లలోని ఫ్లాట్లు పూర్తిగా అమ్ముడైన తర్వాత బిల్డర్ ఈ మార్పు చేస్తున్నారని పేర్కొన్నారు. ఫ్లాట్లు అమ్మే వరకు ఇచ్చిన హామీలన్నింటినీ నమ్మి ఇక్కడ స్థిరపడిన తర్వాత, ఇప్పుడు రోడ్డు స్థలాన్ని ప్లాట్‌గా మార్చి అమ్మడం వాణిజ్య ప్రయోజనం తప్ప మరేమీ కాదన్నారు. గేటును మూసివేయడం వల్ల అపార్ట్మెంట్‌లోని వందల మంది నివాసితులకు నిత్యజీవితంలో తీవ్రమైన ఇబ్బందులు కలుగుతాయని వారు తెలిపారు. సొసైటీ డైరెక్టర్ శేషసాయి మాట్లాడుతూ తమ హక్కులను తుంగలో తొక్కే చర్యను అంగీకరించబోమని, నిర్ణయం మార్చుకోకపోతే హైడ్రాను ఆశ్రయించి న్యాయపరమైన చర్యలు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. పరిష్కారం లభించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షురాలు రత్నం, పూర్వ డైరెక్టర్ రమణి, సాగర్, సూర్యనారాయణరాజు, శోభ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవం అధికారికంగా జరుపడంలో విఫలం

**వికారాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త :** రాజ్యాంగ దినోత్సవం అధికారికంగా జరుపడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని మహాజన్ సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ అన్నారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాదిగ మాట్లాడుతూ, భారత దేశంలో భారత రాజ్యాంగం అమలు కంటే ముందు చట్టపరమైన సంస్కరణలు ఉండేవి కావని, 1770 ఈస్ట్ ఇండియా కంపెనీ పేరుపై బ్రిటిష్ చార్టెడ్ చట్టాల రూపొందించిన బ్రిటిష్ చట్టాల ద్వారా వారి వైస్రాయి ద్వారా పాలన కొనసాగించేవారని తెలిపారు. తదనంతరం బ్రిటీష్ రాణి పేరు పైన భారత దేశంలో పాలన కొనసాగించేవారని, అనేక ఉద్యమాల సాధనతో భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన సందర్భంగా రాజ్యాంగ ఆవశ్యకత ఏర్పడితే రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేసుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులలో ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా నిర్మించారని తెలిపారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ మహాసభ ఆమోదంతో రాజ్యాంగం అవతరించిందని, 1950 జనవరి 26న అమలులోకి రావడం జరిగిందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం యొక్క సారాంశం దేశంలోని సబ్బండవర్గాలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ, రంగాలలో సమాన అవకాశాలు దక్కేల, పౌరులకు ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల ు అందేలా చూడడమే రాజ్యాంగం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ దేశంలోని అన్ని వ్యవస్థలు రాజ్యాంగానికి లోబడే పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 2015లో భారత ప్రభుత్వం నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా అమలులోకి తీసుకురావడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా జరపడంలో విఫలమయ్యాయని తెలిపారు. రాజ్యాంగమే లేకుంటే చీకటి బతుకులుగా, సమ సమాజ స్థాపన జరగడం అసాధ్యం అవుతుందని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ధారూర్ మండల పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు భూమొళ్ల కృష్ణయ్య, మైనార్టీ సెల్ నాయకులు షఫీ, రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

## పారదర్శకంగా సర్పంచ్ ఎన్నికలకు చర్యలు

**కొడంగల్, నవంబర్ 26, ప్రభాతవార్త:** మండలంలోని 25 గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ఉషశ్రీ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. 2వ సాధారణ ఎన్నికల సందర్భంగా నామినేషన్ ప్రక్రియలో భాగంగా రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు.

అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ కొడంగల్ మండలంలో మొదటి విడుతలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం చర్యలు తీసుకుందని తెలిపారు. అందులో భాగంగా ఈనెల 27 గురువారం నుంచి ఈనెల 29 వరకు నామినేషన్‌ల స్వీకరించడం జరుగుతుందన్నారు. ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రిటర్నింగ్ అధికారులు నామినేషన్‌లు స్వీకరించడం జరుగుతుందన్నారు. మండలంలోని రావుపల్లి, ఇందనూర్, కస్తూర్‌పల్లి గ్రామాలకు సంభందించి రావుపల్లి గ్రామంలోని రైతువేదికలో నామినేషన్‌లు స్వీకరించడం జరుగుతుందన్నారు. అలాగే అంగడిరైచూర్, లక్ష్మీపల్లి, సంగాయపల్లి, టేకుల్‌కోడ్ గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులకు గాను అంగడిరైచూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరిస్తారన్నారు. రుద్రారం, పాటిమీదిపల్లి, భువనమ్మతండా, బోయపల్లితండాలకు సంభందించి రుద్రారం రైతువేదికలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ అందజేయాల్సి ఉంటుందన్నారు.

హస్నాబాద్, పెద్దనందిగామలకు సంభందించి హస్నాబాద్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన కేంద్రంలో అధికారులకు నామినేషన్‌లు అందజేయాల్సి ఉంటుందన్నారు. అలాగే పర్సాపూర్, హుస్సేన్‌పూర్, పల్గురాళ్ళతండాకు సంభందించి పర్సాపూర్ రైతువేదికలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేయాల్సి ఉంటుందన్నారు. అలాగే చిట్లపల్లి, ఖాజాఅహ్మద్‌పల్లి, నాగారం, అన్నారం గ్రామాలకు సంభందించి చిట్లపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన కేంద్రంలో అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేయాలని సూచించారు. అలాగే అప్పాయిపల్లి, ఉడిమేశ్వరం, పోచమ్మతండా, ప్యాలమద్ది, చిన్ననందిగామలకు సంభందించి కొడంగల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అభ్యర్దులు నామినేషన్ పత్రాలు అందజేయాల్సి ఉంటుందని ఎంపీడీఓ ఉషశ్రీ తెలిపారు.


సమావేశంలో రిటర్నింగ్ అధికారులతో మాట్లాడుతున్న ఎంపిడివో

## ఉచిత కరెంట్ బకాయిలు చెల్లించండి


మంత్రి పొన్నంకు వినతి పత్రం అందజేస్తున్న రజక సంఘం నాయకులు

**మేడ్చల్, నవంబరు 26. ప్రభాతవార్త :** ఉచిత కరెంట్ పథకానికి పెండింగ్ బిల్లులను ప్రభుత్వం చెల్లించే విధంగా చూడాలని కోరుతూ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు తెలంగాణ రాష్ట్ర రజక సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. విద్యుత్ అధికారులు రజక వృత్తి దారులను ఇబ్బందులకు గురిచే స్తున్నారని, ప్రభుత్వం వెటనే బకాయి బిల్లులు చెల్లిం చి జీరో బిల్లులు ఇచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక సంఘం నేతలు పంజగారి ఆంజనేయులు, సంపత్, పెద్ద లాల్ రాములు, సత్తయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేనెల 17న సామూహిక వందేమాతరం గీతాలాపన

**మేడ్చల్, నవంబరు 26. ప్రభాతవార్త :** వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 17న మేడ్చల్ పట్టణంలో వందేమాతరం ఉత్సవ కమిటీ ఆధర్వంలో సకల జనుల వందేమాతర గీతాలాపన చెయనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. మేడ్చల్‌లో నిర్వహించిన కమిటీ సభ్యుల సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. నిజాం కాలం నుండి చారిత్రిక జిల్లా కేంద్రంగా వెలుగొందిన మేడ్చల్ పట్టణంలో సమస్త సకలజనుల సమక్షంలో బ్రహ్మాండంగా గీతాన్ని ఆలపించాలని ఈ సందర్భంగా సభ్యులు తెలిపారు. అందుకు గాను వచ్చే నెల డిసెంబర్ 1 వ తేదీ నుండి 15 తేదీ వరకు పక్షం రోజులు పాఠశాలలు, కాలేజీలు, యువ, కుల సంఘాల్లో, బస్తీలు, కాలనీలు, వ్యాపార పరిశ్రమలు, మందిరాలు, ప్రార్థన స్థలల్లో సామూహిక వందేమాతర గీత పఠనం చేసే విధంగా ప్రణాళికలు చేపట్టామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా ప్రతి వ్యక్తి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్తా, జిల్లా సాధన సమితి అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సంఘం సభ్యులు రఘురాములు, సనాల విష్ణు చారి, రాధాకృష్ణ, మల్లికార్జున, బిక్షపతి, దోసటి రామచంద్రారెడ్డి, శ్రీశైలం యాదవ్, రమేష్, సుధాకర్, పోతుల హరినాథ్ రెడ్డి, వంశీ మంజరి,బొజ్జ వంశీదర్ రెడ్డి, మధు స్వామి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఉత్సవ కమిటీ సభ్యులు

## కరాటేలో మేడ్చల్ విద్యార్థి చైతన్యకు బంగారు పతకం

**మేడ్చల్, నవంబరు 26, ప్రభాతవార్త :** వికారాబాద్‌లో ఈ నెల 24, 25, 26 తేదీల్లో నిర్వహించిన 69వ ఎస్‌జిఎఫ్ తెలంగాణ స్టేట్ లెవెల్ కరాటే సెలక్షన్స్‌లో మేడ్చల్‌కు చెందిన యూనివర్సల్ 369 మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థి పి. చైతన్య అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించాడు. రాష్ట్ర స్థాయిలో సాధించిన ఈ విజయంతో చైతన్యకు వచ్చే నెల డిసెంబర్‌లో మధ్యప్రదేశ్‌లో నిర్వహించే ఇండోర్‌లో జరగనున్న జాతీయ స్థాయి కరాటే చాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కింది. ఈ సందర్భంగా టీం కోచ్‌లు జి. అక్షయ, మున్నా కుమార్, వీరభద్ర సింగ్, వరుణ్ తేజ్, యూనివర్సల్ 369 అకాడమీ ఫౌండర్ జి. సాయికుమార్, సీనియర్ కరాటే మాస్టర్ చందర్ గారు చైతన్యను అభినందించారు. రాష్ట్ర స్థాయి విజయాన్ని జాతీయ వేదికపై మరింత పెద్ద విజయంగా మార్చుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు తెలిపారు.


పాల్గొన్న అయ్యప్ప స్వాములు, ఉద్యోగులు, భక్తులు

## కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా మహాపడి పూజ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 26, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గ్రౌండ్‌లో గల శ్రీభువనేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద శ్రీఅయ్యప్పస్వామి మహాపడి పూజా కార్యక్రమం ఘనంగా కన్నుకల పండుగగా జరిగింది. బుధవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గ్రౌండ్‌లో ఉన్న శ్రీభువనేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద శ్రీఅయ్యప్పస్వామి మహాపడి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. శ్రీఅయ్యప్పస్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణంలో శ్రీఅయ్యప్పస్వామి మాలధార స్వాముల భక్తి పాటలతో మారుమోగింది. ఈ పూజా కార్యక్రమంలో కలెక్టరేట్‌లో వివిధ శాఖల ఉద్యోగులు కొందరు శ్రీఅయ్యప్పస్వామి మాలలు ధరించటం ఆ స్వాముల ఆధ్వర్యంలో జరుగగా, దీనిలో పలువురు కలెక్టరేట్ ఉద్యోగులు శ్రీఅయ్యప్పస్వామి మహాపడి పూజ సందర్భంగా పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో శ్రీఅయ్యప్పస్వామి పడి పూజ జరగటంతో భక్తులు, ఉద్యోగులు పలువురు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు.

## చికిత్స పొందుతూ గోమతి ఎలక్ట్రానిక్స్ యజయాని శివ కుమార్ మృతి

**చార్మినార్,నవంబరు 26 ప్రభాతవార్త :**

పాతబస్తీ లాల్ దర్వాజ చౌరస్తాలో ఈ నెల 24వ తేదీన గోమ తి ఎలక్ట్రానిక్‌షో రూమ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రగా యల పాలైన షో రూమ్ యజ మాని శివకుమార్ బన్సల్ (48) కంచన్‌బాగ్ డిఆర్‌డిలోని అపో లో ఆసుపత్రిలో చికిత్స మృతి చెందారు.అత్తాపూర్ ప్రాం తానికి చెందిన శివకుమార్ బన్సల్ లాల్‌దర్వాజ చౌరాస్తాలో గోమ తి ఎలక్ట్రానిక్ షోరూమ్‌ను నిర్వహిస్తున్నారు.కాగా సోమవారం రాత్రి షోరూమ్‌లో అగ్ని ప్రమాదం జరగటంతో షో రూమ్ యజమాని శివ కుమార్ బన్సల్ యానభై శాతం కాలి పోయి తీవ్ర గాయాలు అ య్యాయి.పాతబస్తీ కంచన్‌బాగ్ డిఆర్‌డిఎల్‌లోని ఆపోలో ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతూ మంగళవారం రాత్రి మృతి శివ కుమార్ బన్సల్ మృతి చెందారు.శివ కుమార్ అంత్యక్రియలు బుధవారం పురా నాపూల్ శ్మశాన వాటికలో జరిగాయి.పెద్ద ఎత్తున నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన వ్యాపారులు అంత్యక్రియలలో పాల్గొన్నారు.చని పోయిన శివ కుమార్‌కు భార్య,ఇద్దరు కొడుకులు కలరు. కాగా అగ్ని ప్రమాదంలో మృతి చెందిన తెలియని వ్యక్తిని హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలోని కిల్వత్ ప్రాంతా నికి చెందిన మీర్ సజ్జాద్‌అలీగా గుర్తించామని హుస్సే నీఆలం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు తెలిపారు. మృతి చెందిన సజ్జాద్ అలీకి భార్య,కొడుకు,కుమార్తెలు కలరు.ఈ కేసును హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్‌శాఖలో బది'లీల'లు

**హైదరాబాద్,నవంబర్ 26,ప్రభాతవార్త:**

టీజీఎస్పీడీసీఎల్లో విద్యుత్ అధికారులకు భారీగా పదోన్నతులుకల్పించారు. చాలా కాలంగా పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్న ఇంజనీర్లకు, అకౌంట్స్ అధికారులకు పదోన్నతులు కల్పిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. ఎఈ నుంచి ఏడిఈగా 41మంది, ఎడిఈ నుంచి డిఈగా 26మంది, ఎస్ఈ నుంచి సిఈగా 4గురు, డిఈ నుంచి ఎస్ ఈగా మరో 6గురురికి ఇంచార్జ్‌లుగా పదోన్నతు లు కల్పించారు. అయితే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటికీ పాత తేదీలపై పదోన్నతులు పొందిన వారికి వ్యక్తిగతంగా ఉత్తర్వులు అందిం చారు. ఏఈ నుంచి ఏడీఈ, ఏడీఈ నుంచి డీఈ. డీఈ నుంచి ఎస్ఈ. ఎస్ఈ నుంచి సీఈల వరకు, అకౌంట్స్ విభాగంలో జేఏవో,ఏవోలకు సైతం పదోన్నతులు కల్పించారు. అయితే పదో న్నతులను అడ్డం పెట్టుకుని యాజమాన్యంలోని కొందరు అక్రమ బదిలీలకు తెరలేపారనే విమ ర్శలు వినిపిస్తున్నాయి. పదోన్నతులు కల్పించిన వారికి ఖాళీగా ఉన్న పోస్టులు ఇవ్వకుండా నిబం ధనలకు విరుద్ధంగా ఫోకల్ పోస్టులు ఇవ్వడంలో టీజీఎస్పీడీసీఎల్ హెచ్ఆర్ విభాగం భారీగా అక్రమాలకు పాల్పడిందనే ఆరోపణలు విని పిస్తున్నాయి. టీజీఎస్పీడీసీఎల్ యాజమాన్యం బదిలీలు చేయడం విద్యుత్ ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది. బదిలీ చేయాలనుకుంటే ఒకేచోట మూ డు సంవత్సరాలు దాటిన వారికి స్థానచలనం చేసినా ...అవకాశం కల్పించినా న్యాయంగా ఉండేదని, కానీ ఒకటి రెండు సంవత్సరాల లోపల ఉన్న వారినే కాకుండా గతంలో అవినీతి ఆరోపణలు ఉన్న వారికి మరోసారి కీలకపోస్టులు అప్పజెప్పడం ఏంటని విమర్శిస్తున్నారు. ముఖ్యంగా ప్రతిసారి బదిలీల సమయంలో హెచ్ ఆర్ విభాగంలోని ఓఉన్నతాధికారి మంత్రి పేరు చెప్పుకుని పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతు న్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి గతంలో బదిలీ అయిన వారిని క్యాడర్ వారీగా ఒకే జాబితాలో ఇచ్చేవారు. కానీ బదిలీల్లో జరుగుతున్న అక్రమాలు వెలుగులోకి వస్తాయని గత ఏడాదిన్నర కాలంగా వ్యక్తిగతంగా ఉత్తర్వులు వస్తూ వస్తున్నారు. అలాగే కోడ్ సమయంలో బదిలీలపై నిషేధం ఉన్నప్పటికి విద్యుత్‌శాఖలో పదోన్నతుల సాకుతో బదిలీలు చేయడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే పదోన్నతులను కేవలం అధికారుల వరకే పరిమితం చేశారని, ఒ అండ్ ఎం స్టాఫ్‌ను పరిగణనలోకి తీసుకోకపోవడం బాధాకరమని పలువురు ఉద్యో గులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పని చేసేది తామే అయినప్పటికీ సదరు క్యాడ ర్‌కు పదోన్నతులు కల్పించక పోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. గతంలో పదోన్నతులను అన్ని క్యాడర్లలో ఇచ్చే వారని, ప్రస్తుతం పదోన్నతులను అధికారుల వరకే పరిమితం చేసి క్షేత్రస్థాయిలో పని చేస్తున్న వారికి ఇవ్వకపోవడం వెనక అంత ర్యమేమిటని ప్రశ్నిస్తున్నాయి.

## ఆకట్టుకున్న కళ్యాణ శ్రీనివాసం నృత్యరూపకం

**రవీంద్రభారతి, నవంబరు 26 ప్రభాతవార్త :** తెలుగుజాతి ఇలవేల్పు శ్రీ వేంకటేశ్వరుడిగా మ హావిష్ణువు అవతరించి మానవజన్మలో ఉన్న కష్టనష్టాలు, బాధలను అనుభవించి పద్మా వతిగా అవతరించిన లక్ష్మీదే విని పరిణయమాడడమే కళ్యాణ శ్రీనివాసం నృత్యరూపక కథాంశంగా కళ్లకుకట్టింది. ప్రఖ్యాత స్వర గీత రచయిత బాలాంత్రపు రజనీకాంరావు రచన, కె.సూర్య ప్రకాశరావు సంగీతం, పద్మశ్రీ శోభానాయుడు కుమార్తె, శిష్యురాలు సాయి శివరంజనినాయుడు తన శిష్యబృందంతో కలిసి అద్భుతంగా ప్రదర్శించి విచ్చేసిన అశేషప్రేక్షకులను ఆధ్యాత్మికలోకంలో విహరిం పజేశారు.

# కోట్లు కొల్లగొట్టి..ఆపై బోర్డు తిప్పేసి

**మాదాపూర్‌లో నకలీ ఐటీ కంపెనీ బాగోతం - 400 మందిని చీటింగ్.. ఉద్యోగం పేరుతో భారీగా వసూలు**

**హైదరాబాద్, నవంబర్ 26,ప్రభాతవార్త:**

గతంలో సైబర్ నేరాలు అనగానే గుర్తుకొచ్చే పేరు నైజీరియన్లు..సైబర్ నేరాలు చేయడంలో వారిని మించినోళ్లు లేరు. అలాంటిది ఇప్పుడు మనదేశంలో రోజుకో కొత్తరకం నేరగాళ్లు పుట్టు కొస్తున్నారు. వీరు చేస్తున్న మాయ..మోసం చూస్తే మనవాళ్ల మోసాలముందు నైజీరియన్లు బలాదూర్ అనిపించక మానదు. అలా కొత్త కొత్త మోసాలతో కోట్లు కొల్లగొడుతున్న కేటుగాళ్లు నగరంలో ఎంతో మంది అమాయకులు, నిరుద్యోగులు ఈమోసగాళ్ల భారిన పడి లక్షల రూపాయలు పోగొట్టుకొని చివరకు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. హైదరాబాద్‌లో మరో ఐటీ కంపెనీ బోర్డు తిప్పేసి.. 400 మందిని నిలువు నా ముంచేసింది. ఐటీ హబ్‌గా గుర్తింపు పొంది న మాదాపూర్‌లో ఇన్ఫోటెక్ పేరుతో నకిలీ ఐటీ కంపెనీ ఏర్పాటుచేసి.. నిరుద్యోగుల నుంచి భారీ గా వసూలు చేసింది. శిక్షణ, ఆపై ఉద్యోగం అం టూ ఆశ చూపి కోట్లాది రూపాయలు దండుకుని రాత్రికి రాత్రి తట్టాబుట్టా సర్దేసింది. ఆ కంపెనీ డైరెక్టర్‌గా వ్యవహరించిన స్వామినాయుడు, అతడి కుటుంబం కనిపించకుండా పోయింది. గత కొన్ని నెలలుగా మాదాపూర్‌లోని ఓబిల్డిం గ్‌లో ఇన్ఫోటెక్ కంపెనీ పేరుతో స్వామినాయుడు ఆఫీసు ప్రారంభించి.. కార్యకలాపాలు మొదలు పెట్టాడు రోజూ మాదిరిగా బుధవారం ఉదయం తరగతులకు వచ్చిన విద్యార్థులు షాక్ తిన్నారు. కంపెనీ బోర్డు తిప్పేసి, తలుపులకు తాళాలు వేసి ఉండటంతో భిత్తరపోయారు. డైరెక్టర్ సహా మిగతావారి ఫోన్లు స్విచ్ఛాఫ్ కాగా... వాట్సాప్ గ్రూపులు కూడా డిలీట్ చేశారు. స్వామి నాయు డు, అతడి భార్య, ఇంకొందరు వ్యక్తులు ఆచూకీ లేకుండా పోయారు. ఎన్ఎస్ఎన్ ఇన్ఫోటెక్ ఆఫీసుకు చేరుకున్న బాధితులు తలుపులు తట్టినా ఎవరూ స్పందించలేదు. అద్దె కూడా చెల్లించలేదు.. ఎవరో వచ్చి లాక్ వేశారు అని భవనం యజమాని చెప్పడంతో అసలు విషయం బయటపడింది.

దీంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన బాధితులు.. సైబరాబాద్ కమిషనరేట్‌లో ఫిర్యాదు చేశారు. అలాగే ఈ ఏడాది మే నెలలో నూ ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. గచ్చి బౌలిలో ప్యూరోపాల్ క్రియేషన్ అండ్ ఐటీ సోలు షన్స్ అనే కంపెనీ నిరుద్యోగులను మోసం చే సింది. ఐటీ ఉద్యోగాల పేరుతో ఒక్కొక్కరి నుంచి రూ. 3 లక్షల చొప్పున దాదాపు 200 మంది నుంచి వసూలు చేసి బోర్డు తిప్పేసింది. దీనికి ముందు మాదాపూర్‌లో ప్రొటెక్ హై పేరుతో ఏర్పాటైన కంపెనీ రూ. 1.5 నుంచి 2 లక్షల వరకు డబ్బులు కట్టించుకుని ఉద్యోగంలో చేర్చు కుంది. వారితో 9 నెలల పాటు పని చేయించు కుని కేవలం 3 నెలల మాత్రమే జీతాలు చెల్లిం చి, ప్రాజెక్టులు రావడం లేదని చెప్పి ప్లేటు ఫిరాయించింది.


పార్కు స్థలం వద్ద కాలనీ వాసులు


## పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా

**అల్వాల్, నవంబరు 26 ప్రభాతవార్త:**

అల్వాల్ మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని గంగా ఎవెన్యూ స్థలాన్ని హైడ్రా తమ ఆధీనంలోకి తీసుకుని ఫెన్సింగ్ వేయడం జరిగిం ది. ఇటీవల కాలనీ వాసు లు హైడ్రా కమీషనర్ రంగ నాథ్‌ను కలిసి కాలనీకి చెం దిన ఓపెన్ స్పేస్ 2400 గజా లు స్థలం ఉన్నట్లు వివరించారు. రియల్ వ్యాపా రులు స్థలం కబ్జాకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తక్షణం స్పందించిన ఆ యన స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సిబ్బందిని అదేశించారు. పార్కు స్థలాన్ని రక్షించిన హైడ్రా విభాగానికి కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ పార్కు స్థలం విలువ సుమారు 10 కోట్లు ఉండడం విశేషం

# సంతకెళుతున్నారా?

# జర జాగ్రత్త



**చిన్నపిల్లలతో చోరీలు చేయిస్తున్న దొంగల ముఠా**
**సెల్‌ఫోన్‌లే టార్గెట్‌గా తర్ఫీదు ఇస్తున్న కేటుగాళ్లు**
**ప్రతివారం 10 ఫోన్‌ల వరకూ మాయం**
**ఫిర్యాదు చేసినా రికవరీ అంతంతమాత్రమే..**

**మొయినాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త :** మొయినాబాద్ మున్సిపాలిటిలో జరిగే వారపుసంతలో దొంగల ముఠా హల్‌చల్ చేస్తోంది. ప్రతి సోమవారం ఇక్కడ సంత జరుగుతుంది. పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున కూరగాయలు, నిత్యవసర సరుకులు కొనుగోలు నిమిత్తం వస్తారు. రద్దీ ఎక్కువగా ఉండటంతో పలువురు కేటుగాళ్లు సంత మార్కెట్‌ను అడ్డాగా చేసుకుని దొంగతనాలే జీవనోపాధిగా ఎంచుకుంటున్నారు. పాఠశాలలకు వెళ్లకుండా ఆకతాయిగా తిరిగే చిన్న పిల్లలను ఇందుకోసం ఎంచుకుంటున్నారు. టార్గెట్‌లు విధించి సెల్‌ఫోన్‌లు చోరీ చేయిస్తున్నారు. ఎక్కువగా జేబులు కొల్లగొట్టిన వారికి కమీషన్ ఎక్కువ ఇస్తానంటూ ఆశపెట్టి దోచుకుంటున్నారు. ఈ విధంగా దాదాపు పది మంది వరకూ పిల్లలను వాడుకుంటున్నారని తెలుస్తోంది. సంత వేళల్లో రద్దీగా ఉంటే సమయాన్ని ఎంచుకుని సెల్‌ఫోన్‌లే టార్గెట్‌గా చోరీలు చేయిస్తున్నారు. ముఖ్యంగా రోజువారీ కార్మికులు.. పేద, మధ్యతరగతి వర్గాలు కూరగాయల సంతకు ఎక్కువగా వస్తున్నారు. కొనుగోలుదారులతో కలిసిపోయి.. హస్తలాఘవాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రతివారం దాదాపు 10 సెల్‌ఫోన్‌ల వరకూ సెల్‌ఫోన్‌లు మాయం అవుతున్నట్లు సమాచారం. బాధితుల్లో అందులో కొంత మంది మాత్రమే పోలీస్టేషన్‌లలో ఫిర్యాదుచేస్తున్నారు. సంతలో దొంగతనాల జోరు పెరుగుతోందని సమాచారం తెలిసినా అరికట్టటానికి పోలీసుల వైపు నుంచి ఏ రకమైన ప్రయత్నాలు జరగటంలేదు. కనీసం దొంగిలించిన సెల్‌ఫోన్‌ల రికవరీ విషయంలోనూ పోలీసులు సీరియస్‌గా తీసుకోవటంలేదన్న ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా పోలీసు అధికారులు దొంగల ముఠా ఆగడాలను అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. తాను ఇటీవల రూ.15వేలు ఖర్చుచేసి ఫోన్ కొనుక్కున్నానని.. గత వారం కూరగాయల కోసం సంతకు వెళ్లిన సమయంలో చోరీకి గురి అయిందని....మూడు నెలల కష్టం దొంగల పరమైందని ఓ కార్మికుడు ఆవేదన వ్యక్తంచేశాడు. దీనిపై మొయినాబాద్ సిఐ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సంతలో సెల్‌ఫోన్ దొంగతనాల ఘటనలు చోటుచేసుకుంటున్న సంగతి వాస్తవమేనని చెప్పారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు వెంటనే సి.ఈ.ఐ.ఇ పోర్టల్ ద్వారా వెంటనే వాటిని బ్లాక్‌చేయించి, ఐ.ఎం.ఈ నెంబర్ ద్వార 50శాతం రికవరి చేస్తున్నామని వివరించారు. సంత సమయాల్లో సిబ్బందిని మఫ్టీలో నిఘా పెట్టామని చెప్పారు. సంతకు వచ్చే మహిళలు బంగారం వస్తువుల విషయంలో జాగ్రతలు తీసుకోవాలని కోరారు. సెల్‌ఫోన్‌లను బ్యాక్ ప్యాకెట్‌లలో పెట్టుకొకూడదని సూచించారు.

## ద్విచక్రవాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీ

# మంచిరేవులకు చెందిన కీసరి శంకర్ మృతి

**మొయినాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త :** గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో ద్విచక్రవాహనం పై వెళ్తున్న వ్యక్తి మరణించిన సంఘటన మొయినాబాద్ పోలీస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది, పోలీసులు కీసరి రాజు (43) మంచిరేవుల మృతుడి సహోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెలిపిన వివరాల ప్రకారం తేది 26 బుధవారం షుమారు మధ్యాహ్నం 3 గంటల సమయంలో నార్సింగి మున్సిపాలిటి మంచిరేవలకు చెందిన కీసరి శంకర్ (46) (తండ్రి.కీర్తిశే. రాములు) తన బంధువులు అజీజ్‌నగర్‌లో దినవారం ఉండడంతో మంచిరేవుల నుండి అజీజ్‌నగర్ పాత చౌరస్తా రోడ్డుమార్గంలో గ్రామంలోనికి వెళ్తుండగా ఆలయం ఫామ్ హౌస్ ముందు గుర్తు తెలియని వాహనండీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు, మృతదేహన్ని ఉస్మానియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు, ఇట్టి విషయం పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటన జరిగిన సమయంలో రోడ్డుద్వారా వెల్లిన కొంత మంది మాత్రం వాటర్ ట్యాంకర్ ఢీ కొట్టిందని అక్కడ ఎవరు లేక పోవడంతో వాహనంతో ఢీ కొట్టిన వ్యక్తి పరారయ్యారని తెలిపారు. పోలీసులు ఆ విధంగా రోడ్డు మార్గన ఉన్న పామ్‌హౌస్‌ల ఇతర సిసి కెమారాల ద్వారా వహనాన్ని కనుగొనే పనిలో ఉన్నారు,

## బైక్‌పై నుంచి పడి వ్యక్తి మృతి

**జిల్లేడు చౌదరిగూడెం, నవంబరు, 26, ప్రభాతవార్త:** అదుపు తప్పి బైక్‌పై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పద్మారం శివారులో చోటు చేసుకుంది. మండలంలోని బోయగూడ గ్రామానికి చెందిన బోయ చంద్రయ్య మంగళవారం సాయంత్రం టిఎస్ 07జె డబ్లు 1724 నెంబరు గల హోండా షైన్ బైక్‌పై చౌదాపూర్ వెళ్తానని బయలు దేరాడు, రాత్రి సమయంలో పద్మారం శివారులో అదుపు తప్పి పద్మారం గ్రామ శివారులో గల గాడుదుల భాస్కర్ వ్యవసాయ పొలంలో పడివున్నాడు. అక్కడ చంద్రయ్య మృత దేహాన్ని చూసి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. చంద్రయ్య భార్య భారతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.



రోడ్డు పక్కన ఉన్న గుంతలో పడిన బైక్

## మద్యం సేవించి యువకుడి మృతి

**మొయినాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త :** మద్యం సేవించి వచ్చి పడుకొని ఓ యువకుడు దుర్మరణం చెందిన సంఘటన మొయినాబాద్‌న పోలిస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు బైండ్ల జ్యోతి (28) మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ మండలంలోని నాగిరెడ్డి గూడ గ్రామానికి చెందిన భైండ్ల నరేష్ (30) తేది 25.11.2025 నాడు రాత్రి 10:30 గంటల సమయంలో నరేష్ మద్యం సేవించి వచ్చి పడుకున్నాడు, తిరిగి తేది 26.11.2025 నాడు ఉదయం 8 గంటలకు అతని భార్య నిద్ర లేపగా అతను లేవలేదు, వెంటనే అతనిని భాస్కర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకొని వెళ్లారు. అక్కడ డాక్టర్ పరీక్షించి అతను చనిపోయాడని తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అత్యాచారం కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

**కొత్తూర్, నవంబరు 26, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలం అక్కివేని గూడలో చోటుచేసుకున్న మహిళపై అత్యాచారం కేసులో పోలీసులు వేగంగా స్పందించి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. అక్టోబర్ 22, 2025 న బూర్గుల ఎక్స్ రోడ్ వద్ద నుంచి ఒక మహిళను బలవంతంగా బైక్‌పై ఎక్కించుకుని అక్కివేని గూడ సమీపంలోని నిర్మానుష ప్రదేశానికి తీసుకెళ్లి అత్యాచారం చేసి, ఆమెను బెదిరించి శరీరంపై ధరించిన బంగారం, వెండి అభరణాలను దోచుకుని పరారె నట్టు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు విచారణను వేగవంతం చేసి, బుధవారం ఈ ఘటనకు బాధ్యు లైన ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండుకు తరలించారు. అరెస్టు అయిన నిందితులు ఎ1 నల్లబోతుల సలేశ్వరం (రాజు) తండ్రి తిరుమలయ్య వయస్సు 47 సంవత్సరాలు బొల్లారం గ్రామం, బ్రాహ్మణ్ కుట్కూర్ మండలం, కర్నూలు జిల్లా. సొంత గ్రామం లింగాల గ్రామం మండలం, నాగర్ కర్నూల్ జిల్లా ఎ2: ఎరుకలి లోకేశ్ తండ్రి: ఎరుకలి నాగేశ్వర్ రావు వయస్సు: 20 సంవత్సరాలు వృత్తి: డ్రైవర్. నివాసం: హౌస్ నం. 4115/ఎ, ఉంగర్ని గుండ్ల, లక్ష్మీ మ్రపల్లి గ్రామం, డూన్ టౌన్, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్, వీరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని పోలీసులు తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

## కొడంగల్‌లోనే మెడికల్ కళాశాల నిర్మించాలి

**కొడంగల్, నవంబరు 26, ప్రభాతవార్త :** కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లిలోనే మెడికల్,వెటర్నరీ,నర్సింగ్ కళాశాలను నిర్మించాలని కెడిపి,జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కెడిపి,జేఏసీ అద్వర్యంలో పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో గల అంబేద్కర్ వినగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా కెడిపి,జేఏసీ కోకన్వీనర్ గంటి సురేష్‌కుమార్, యు.రమేష్ బాబు, ఎస్.ఎం.గౌసన్, భీంరాజ్‌లు మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత దేశంలో శంకుస్థాపనలు చేసిన చోట అభివృద్ధి,పనులు కొనసాగించకుండా మరో ప్రాంతానికి తరలించడం సిగ్గుచేటన్నారు. ప్రజాస్వామ్య బద్దంగా శంకుస్థాపనలు చేసిన చోటనే పనులు ప్రారంభించాలని ఏ మండల అభివృద్ధి ఆ మండలంలోనే జరగాలని వారు డిమాండ్ చేశారు. ఇండస్ట్రియల్ కారిడార్ కోసం భూసేకరణ చేసిన ప్రాంతంలో విద్య,వైద్య భవనాలు ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాసాని వెంకటయ్య ,షాకీర్, శామప్ప ,మల్కప్ప, మైబలి, మోహన్, బస్వరాజ్ పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి..!

### ఎమ్మెల్యే శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గట్టుపల్లి రాజు

**షాద్‌నగర్, నవంబరు 26, ప్రభాతవార్త :** షాద్ నగర్ నియోజక వర్గం చౌదరిగుడా మండల తూంపల్లి కి చెందిన భారత రాష్ట్ర సమితి నాయకుడు గట్టుపల్లి రాజు బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అవతరణ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. తుంపల్లి రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఈ చేరిక జరిగినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలు పూర్తి స్వేచ్ఛ స్వతంత్రాలు ఉన్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేకే కృష్ణ, యువ నాయకుడు గుట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న గట్టుపల్లి రాజు

## సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ : ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్,నవంబర్ 26 ప్రభాతవార్త:** దేశంలోని అన్నికులమతా లకు సమాన హక్కులు రాజ్యాంగం ద్వారా అందించిన మహనీ యుడు బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని భావి భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కంటో న్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. భారత రాజ్యాంగాన్ని పార్లమెంట్‌లో ఆమోదించిన రోజును పురస్కరించుకొని బుధవారం పికెట్ చౌరస్తాలోని అంబేద్కర్ నగర్,జగ్జీవన్‌రామ్‌ల విగ్రహానికి పాలాభి షేకం చేసి దేశానికి ఆయన చేసిన సేవలు, రిజర్వేషన్లను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంకి రవిందర్,ముప్పిడి మధుకర్, శేఖర్ ముదిరాజ్, మారుతీ గౌడ్, దుద్దు సత్య నారాయణ, జె.భాస్కర్ పాల్గొన్నారు.





గ్రూప్-1 విజేత మారుతికి సన్మానం చేస్తున్న పాంబండ ఆలయ ఛైర్మన్

## గ్రూప్-1 విజేతకు అభినందన

**కుల్కచర్ల, నవంబర్ 26, ప్రభాతవార్త:** గ్రూప్ 1 ఉద్యోగం సాధించడం అభినందనీయమని పాంబండ ఆలయ ఛైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల విడుదలైన గ్రూప్ర-1 ఫలితాల్లో కుల్కచర్ల మండలం తీరుమలపూర్ గ్రామానికి చెందిన గోల్ల మారుతి మునిసపల్ కమిషనర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పాంబండ ఆలయ ఛైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దోమలో సంఘీబావం తెలుపుతున్న బిసి నాయకులు

## దోమ మండల బిసి జెఏసి కమిటి ఎన్నిక

**దోమ, నవంబర్ 26, ప్రభాతవార్త:** మండలమలో బిసిలందరు ఐకమత్యంతో ఉండి బిసిలకు కేటాయించిన 42 శాతం రిజర్వేషన్‌ను సాధించుకొనుటకు అందరూ ముందుకు రావాలని నూతనంగా నియమితులైన మేకలగోవర్ధన్ ముదిరాజ్ అన్నారు.దోమ మండల కేంద్రములోని కళ్యాణ మండపములో మండల బిసి నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్బముగ ఆయన మాట్లాడుతూ మండల బిసి జెఏసి హడ్‌హక్ కమిటి ద్వారా మండల బిసి సినియర్ నాయకులు నన్ను ఎన్నుకున్నందున మండల బిసి ప్రజలకు బాధ్యతగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.మండల బిసి జెఏసి కమిటి అధ్యక్షులుగా అయినాపూర్ గ్రామానికి చెందిన మేకలగోవర్ధన్ ముదిరాజ ్,ఉపాధ్యక్షులుగా బొంపల్లి గ్రామానికి చెందిన నరసింహయాదవ్, ప్రధానకార్యదర్శిగా దోమ గ్రామానికి చెందిన రమేష్‌గౌడ్ ,మహేశ్‌కుమార్,జనరల్ సెక్రటరిలుగా డాక్టర్ బోయినిజగన్మోహన ్,సలహాదారులుగా రామక్రిష్ణదనేశ్వర్,బోయిని లక్ష్మయ్య ,శాంత్‌కుమార్,శ్రీశైలం,కేశవులు,బంగ్లయాదయ్యగౌడ్,చందు,గోపాల్,గోవర్ధన్,జంగయ్య,ప్రచార కార్యదర్శిగా జోగు వెంకటయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఆసుపత్రిలో ఉన్న వారికి ఆర్థిక సాయం అందజేత

**కేశంపేట, నవంబర్ 26, ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని సంతాపూర్ గ్రామానికి చెందిన ఎద్దు శివ కుమార్ హైదరాబాద్ లోని అమీర్పేట్‌లో గత వారం రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. శివకుమార్‌ది నిరుపేద కుటుంబం కావడంతో ఆసుపత్రికి వెళ్లి శివకుమార్‌ను పరామర్శించి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.1 లక్షను గురువారం శివకుమార్ తండ్రి రాములుకు బిఆర్ఎస్ యువ నాయకుడు సాజిద్, ప్రభాకర్ రెడ్డిలు అందజేశారు.తమ కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని గొప్ప మనసుతో ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించిన సాజిత్, ప్రభాకర్ రెడ్డిలకు శివకుమార్ బంధువులు. స్నేహితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

### అధికారుల అవకతవకలతో

## బిసిలకు అన్యాయం

**కొడంగల్, నవంబరు 26, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికారుల అవకతవకలతో బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని ఉమ్మడి జిల్లా జాతీయ బీసీ సంఘం కార్యదర్శి వేణుగోపాల్ ముదిరాజ్,సీనియర్ న్యాయవాది బోయిని వెంకటయ్య,కొడంగల్ తాలూకా జాతీయ బీసీ సంఘం అద్యక్షులు మన్నె బస్వరాజ్‌యాదవ్‌లు ఆరోపించారు.బుధవారం వారు కొడంగల్‌లో విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలు అధిక శాతం ఉన్నా ఏ ఒక్క వార్డు కూడ బీసీలకు రిజర్వేషన్ కాలేదన్నారు. కొడంగల్ మండలంలోని టేకుల్‌కోడ్ గ్రామంలో 10 వార్డులు ఉండగా ఒక్క వార్డు కూడా బీసీలకు రిజర్వేషన్ రాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.అలాగే మండలంలోని పాటిమీదిపల్లి గ్రామంలో 8 వార్డులలో కూడా ఒక్క వార్డు కూడా బీసీలకు రిజర్వేషన్ కాకపోవడంతో బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు.ఆయా గ్రామాల్లో బీసీలు అధిక శాతం ఉన్నా ఒక్కవార్డు కూడ బీసీలకు రిజర్వేషన్ కాకపోవడం విచారకరమన్నారు.



మాట్లాడుతున్న బిసి సంఘం నాయకులు

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**కేశంపేట నవంబర్ 26 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని అల్వాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గులాం సమీర్ పటేల్ తండ్రి కీర్తిశేషులు అయిన గులాబ్ తాహెర్ పటేల్ జ్ఞాపకార్థంగా 10 వేల రూపాయల ఖర్చుతో 20 మంది నిరుపేదలైన వృద్ధులకు బుధవారం దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా సమీర్ పటేల్ మాట్లాడుతూ చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని నిరుపేదలైన వృద్ధులు చలి బారిన పడి వారి ఆరోగ్యాలు క్షీణించిపోకుండా ఉండేందుకే దుప్పట్లను పంపిణీ చేశామని ఆయన తెలిపారు. గొప్ప మనసుతో మాకు దుప్పట్లను పంపించిన సమీపటేల్ కు వృద్ధులు కృతజ్ఞతలు తెలిపారు.



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న సమీర్ పటేల్,తదితరులు

## జిల్లేడులో విగ్రహప్రతిష్ఠాపన



పూజ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

**జిల్లేడు చౌదరిగూడెం, నవంబరు 26, ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జిల్లెడు గ్రామంలో గత రెండు రోజుల నుంచి నాగుల విగ్రహా ప్రతీష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం, అభిషేకం, ప్రత్యేక పూజలు చేసి ఊరెగింపు కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన మిదిగడ్డ శ్రీనివాస్ మాధవి దంపతులు దాదాపె రెండు లక్షలు విరాళం ఇచ్చారు. గ్రామ మాజి సర్పంచ్ బాబురావు, గ్రామస్తులు దాతలకు శాలువాలతో సన్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, శశిధర్, సత్యయ్య, బాల్‌చంద్రయ్య,, కిష్టయ్య, ప్రకాష్, నవీన్‌పటేల్, ఎల్లేష్, ప్రభు, మహేష్, వెంకటేష్, రాజన్న, నరేష్, బాలయ్య, రఘు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా సిసి రోడ్డు నిర్మాణ పనులు

**షాద్‌నగర్, నవంబరు 26, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పటేల్ రోడ్డు నుంచి చటాన్ పల్లి గేట్ వరకు నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను మున్సిపల్ అధికారులు స్థానిక నాయకులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, కాంట్రాక్టర్ అఫ్జల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్ సీనియర్ నాయకులు అగ్గనూర్ బస్వం చెంది తిరుపతిరెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం పటేల్ రోడ్డు వాసులు నీరటి వాసు, షఫీద్దిన్, రాజమోని జగదీష్, మన్నే రవి ముదిరాజ్, కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్ పాల్గొన్నారు.



పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

## ఏడవ చిన్న నీటి తరహా నీటి వనరుల గణనను పకడ్బందీగా నిర్వహించాలి

### ..మూడుచింతలపల్లి తహసీల్దార్ టి.సుచరిత ..జరిగిన శిక్షణా కార్యక్రమం



మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ టి.సుచరిత,పాల్గొన్న అధికారుల దృశ్యం

**శామీర్‌పేట, నవంబర్ 26, ప్రభాతవార్త:** ఏడవ చిన్న నీటి తరహా నీటి వనరుల గణనను పకడ్బందీగా నిర్వహించాలని మూడు చింతలపల్లి తహసీల్దార్ టి.సుచరిత ఎన్యుమరేటర్లకు సూచించారు. బుధవారం మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏడవ చిన్న నీటి తరహా నీటి వనరుల గణన నిర్వహణపై ఎన్యుమరేటర్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ గణనకు 2023-24సంవత్సరంనకు ప్రామా ణికంగ పేపర్ రహితంగా మొబైల్ నందు ప్రత్యేకంగా రూపొం దించిన యాప్ ద్వారా గణన చేయటం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎన్యుమరేటర్లకు మండల ప్రణాళిక అండ్ గణాంక అధికారి కె.రాధిక ఈ శిక్షణను ఇచ్చారు. ఈ శిక్షణ సందర్భంగ తహసీల్దార్ టి.సుచరిత మాట్లాడుతూ ఈ గణనలో గణకులుగా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, గ్రామ పరిపాలన అధికారులు, ఇతరులను తీసుకుని ఈ గణనను నవంబరు 27 నుంచి డిసెంబరు 20వరకు నిర్వహించటం జరుగుతుందని, గణను పకడ్బంధీగ నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో గణన ఎన్యుమరేటర్లుగా గ్రామ పాలన అధికారులను,పంచాయతీ కార్యదర్శులను, మున్సిపాల్టీ సిబ్బందిని, విఆర్ఎలను, ఇరిగేషన్ సిబ్బందిని నియమించటం జరిగిందని శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు.

## పొన్నాల్‌లో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం - గృహప్రవేశం

**శామీర్‌పేట, నవంబర్ 26, ప్రభాతవార్త:** పొన్నాల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవం-గృహప్రవేశ కార్యక్రమం జరిగింది. బుధవారం మూడుచింతలపల్లి మండలంలోని పొన్నాల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారులు మ్యాడబోయిన విజయను ఇందిరమ్మ ఇళ్లు పూర్తి కావటంతో ప్రారంభోత్సవం-గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు డి.వెంకటేశ, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్‌లు, పొన్నాల్ గ్రామ మాజీ ఉపసర్పంచు గడ్డం రమేశ్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, పలువురు నాయకులు బి.నర్సింగ్‌రావుగౌడ్, జి.భస్వా ెండ్డి,వి. శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని లబ్దిదారులు విజయను అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయటంతో తన స్వంత ఇంటి కల నెరవేరిందని వారికి లబ్దిదారు విజయ దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, అనుబంధ సంఘాల కమిటీల అధ్యక్షులు, టెంపుల్ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, ఆ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పొన్నాల్‌లో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం, గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల దృశ్యం

## ప్రభుత్వం పేదల భూములు లాక్కోవడం సరైనది కాదు

### గ్రామాలలో గ్రామసభ నిర్వహించి రైతుల అభిప్రాయం తీసుకోవాలి .. సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్

**షాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:** షాబాద్ మండల పరిధిలోని రేగడి దోస్వాడ, తాళ్లపల్లి, మక్తగూడ, ఎంకమ్మ గూడ గ్రామాల లో సర్వేనెంబర్102లో వందల ఎకరాల భూమి లాక్కోవడం సరైనది కాదు దీనిని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది పేదలు బడుగు బలహీనవర్గాలు గత 1954 సంవత్సరం నుంచి ఆ భూములలో సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారు ఆ భూమిని ప్రభుత్వం లాక్కోవాలని చూస్తే సిపిఎం పార్టీ రైతులకు అండగా ఉంటుందని వారి తరఫున పోరాటం నిర్వహిస్తామని అన్నారు ఒకవేళ ప్రభుత్వం భూమి తీసుకోవాలనుకుంటే గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలి అలాంటివి ఏమి నిర్వహించకుండా రైతుల వద్ద బలవంతపు భూసేకరణ చేయడం సరైనది కాదు. రైతులు భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉంటే 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించి తీసుకోవాలి గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలోనే 2013 భూ సేకరణ చట్టాన్ని తీసుకువచ్చారని కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం దానికి భిన్నంగా రైతుల వద్ద బలవంతపు భూసేకరణ చేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది పేద రైతులతో కలిసి ఉద్యమం చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



అల్లి దేవేందర్ సిపిఎం డివిజన్ కార్యదర్శి

## రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాలి

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 26, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని ప్రతాప సింగారం జడ్పీ ప్రభుత్వ పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాఠశాలలోని 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువు తున్న విద్యార్థులకు భారత రాజ్యాంగం దాని విశిష్ట తపై వ్యాసరచన పోటీలను స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించినట్లు సంస్థ అధ్యక్షుడు కె. యాద గిరి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు రవి కుమార్‌తో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కె. యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు భారత రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు. వ్యాసరచన పోటీల నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో రాజ్యాంగం పట్ల అవగాహన కల్గుతుందని అన్నారు. భారత రాజ్యాంగం పట్ల రాజ్యాంగ స్ఫూర్తిని పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు


కోట్‌పల్లిలో భారత రాజ్యాంగంపై మాట్లాడుతున్న మండల విద్యాధికారి చంద్రప్ప

**కోట్‌పల్లి, నవంబరు 26, ప్రభాత వార్త:** కోట్‌పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో బుధవారం నాడు భారత రాజ్యాంగం 76 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలతో సత్కరించారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి చంద్రప్ప మాట్లాడుతూ.. విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించెందుకు భారత రాజ్యాంగంలోని పీఠిక అని అదే విధంగా స్వేచ్ఛ సమానత్వం ,లౌకికత, సమాఖ్య రాజ్య వ్యవస్థ, కేంద్ర రాష్ట్ర జాబితాలు గురించి వివరణ ఇచ్చారు. దేశ ప్రజలందరికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్యం అందించడానికి భారత రాజ్యాంగం ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశం, అంజయ్య, శ్రీనివాస్, వెంకటేశం, నవీన్‌కుమార్, యాస్మిన్‌బేగం, ఫాతిమాబేగం, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం
# ఓ పవిత్ర గ్రంధం

**షాద్‌నగర్, నవంబరు 26, ప్రభాతవార్త :** ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని ముందుకు నడిపిస్తున్న పవిత్ర గ్రంధం భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు దాటిన సందర్భంగా షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు సింగ పాగ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్సి సెల్ తాలూక అధ్యక్షుడు కరోల్ల సురేందర్, ౖనేతలు బాధేపల్లి సిద్దార్థ, జాంగారి రవి, ఫరూఖ్ నగర్ మండల ఎస్సి సెల్ అధ్యక్షుడునాగి సాయిలు, సీనియర్ నేత లింగరం కృష్ణయ్య , నందిగామ ఎస్సి సెల్ అధ్యక్షుడు ఉమ్మెంత్యల అంతయ్య, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా షాద్ నగర్ తాలూ ఎస్సి సెల్ అధ్యక్షుడు కరోల్ల సురేందర్ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థకి ప్రాణం పోసిన రాజ్యాంగ ముసాయిదా చేపట్టిన చారిత్రాత్మక దినం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ సీనియర్ నేత బాధే పల్లి సిద్దార్థ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగం, ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అని పేర్కొన్నారు. ఫరూఖ్ నగర్ ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు నాగి సాయిలు, షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ సీనియర్ నేత బాధే పల్లి సిద్దార్థ, ఎస్సి సెల్ తాలూక అధ్యక్షుడు కరోల్ల సురేందర్, నేతలు జాం గారి రవి, సింగాపగ అనిల్ కుమార్, ఫరూఖ్ నగర్ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు నాగి సాయిలు, ఎస్సి సెల్ నేత లింగారం కృష్ణయ్య,నందిగామ మండల కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు ఉమ్మెంత్యల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఎస్సీ సెల్ తాలూకా నాయకులు

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**షాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగం ఆమోదం పొందిన దినమైన నవంబర్ 26, రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని,షాబాద్ మండలం మన్మర్రిలోనీ ప్రాథమిక పాఠశాలలో ఫాదర్ ఆఫ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి 76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ...ఆధునిక భారత రాజ్యాంగ రూపశిల్పి, రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు భవిష్యత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి ఆధునిక కాలానికి అవసరమైన, కాలానుగుణమైనటువంటి సవర ణలకు,మార్పు చేర్పులకు అనుకూలమైన ఆధునిక భారత రాజ్యాంగాన్ని రూపొందించి, అందులో ముఖ్యంగా భారత పౌరులు పొందే హక్కులు, వారు చేయవలసిన విధులు, అనుసరించవలసిన ఆదేశిక సూత్రాలను పొందుపరచడం జరిగిందని, రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల వలన నేడు బడుగు, బలహీన, పేద విద్యార్థులు స్వేచ్ఛగా విద్యను అర్జించడం జరుగుతుందని, మహిళలు ఉద్యోగ, వ్యాపార,రాజకీయ రంగాలలో పురుషులతో సమానంగా రాణించగలుగుతున్నారని, విభిన్న సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన భారతదేశంలో అనేక కులాలు, మతాలు ఉన్నప్పటికిని భారత పౌరులు అందరు స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావంతో కలిసిమెలిసి జీవించగలుగుతున్నారని, రాజ్యాంగ ప్రవేశికలోని అంశాలను ద్యార్థులకు వివరించి, భారత రాజ్యాంగ ఒక పవిత్ర గ్రంథమని, మనందరం దానిని గౌరవించాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్, ఉపాధ్యాయురాలు వెంకటమ్మ,



రాజ్యాంగ అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

చంద్రకళ, పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ వెంకటేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకే దిక్సూచి


అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న బిజెపి నాయకులు

## ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం..
## దేశాన్ని ముందుకు నడిపిస్తున్న పవిత్ర గ్రంధం భారత రాజ్యాంగం

**చేవెళ్ల, నవంబరు 26, ప్రభాతవార్త :** ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని ముందుకు నడిపిస్తున్న పవిత్ర గ్రంధం భారత రాజ్యాంగమని, బిజెపి చేవెళ్ల మునిసిపల్ అధ్యక్షుడు అతేలి అనంతరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్ గుప్తా, జిల్లా యువ నాయకుడు మల్కారి డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు. రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాల సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం పూలమాలలు నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థకి ప్రాణం పోసిన రాజ్యాంగ ముసాయిదా చేపట్టిన చారిత్రాత్మక దినం, జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత శ్రీ అంబేద్కర్‌ని స్మరించుకుంటూ వారికి ఘన నివాళి అర్పిస్తూన్నాం అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగం, ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అవడంలో సందేహం లేదని స్పష్టం చేశారు.భారతదేశంలో ఎన్నో మతాలు, కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్పతనమే అని తెలిపారు.. అంతటి మహత్తరమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన డాక్టర్ అంబేద్కర్ గొప్ప మేధావి అని అన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభసందర్భంలో రాజ్యాంగ నిర్మాతలైన బిఆర్ అంబేద్కర్, న్యాయ కోవిదులు, రాజ్యాంగ నిపుణులు, స్వాతంత్ర సమరయోధుల సేవలను స్మరించుకోవడం మన కర్తవ్యం చెప్పారు. ఈ దేశంలో భారత రాజ్యాంగం ఆమోదించబడి 75 సంవత్సరాల భారత రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు చెడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. భారత రాజ్యాంగం ఎంతో గొప్పది అని 140 కోట్ల జనాభాకు ప్రజాస్వామ్యం అందించింది అనిభిన్నత్వంలో ఏకత్వం మన రాజ్యాంగం. ప్రాథమిక హక్కులు, లౌకిక వాదం మనకు రాజ్యాంగం నుంచి కల్పించబడ్డాయి. మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు ఆదర్శమన్నారు. పౌరుల కోసం ఎన్నో హక్కులు కల్పించింది. అన్ని మతాలను ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం ఉన్న మనదేశంలో భిన్నత్వంలో ఏకత్వం, ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్యస్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగందే కీలక పాత్ర పోషస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ బిజెపి నాయకులు శ్రీనివాస్, అశోక్ శ్రీకాంత్ రెడ్డి గణేష్ మిట్టు , తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి స్కూల్లో రాజ్యాంగ దినోత్సవం..


సంస్కృతి స్కూల్లో జరిగిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి బలమైన స్థిరస్థంభం అని సంస్కృతి స్కూల్ ప్రిన్సిపాల్ రెహానా పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపల్ పామెన వార్డులోని సంస్కృతి స్కూల్లో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రెహనా పాఠశాల విద్యార్థులకు రాజ్యాంగ నిర్మాణ చరిత్రను వివరించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో దాదాపు మూడు సంవత్సరాలపాటు సాగిన రాజ్యాంగ రూపకల్పన ప్రక్రియ చివరకు 1949 నవంబర్ 26న పూర్తై, 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన విషయాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అంబేద్కర్ దూరదృష్టితో రూపొందించిన భారత రాజ్యాంగం సమాన హక్కులు, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సోదరభావానికి పునాది వేసిందని ఆమె తెలిపారు. పౌర హక్కులతో పాటు కర్తవ్యాలను కూడా పాటించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని రెహనా విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల్లో పౌర జాగృతి పెంపొందించే లక్ష్యంతో చట్టపాలన, సమాజంలో బాధ్యతాయుత ప్రవర్తన, దేశ ఆస్తుల సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలను ప్రసంగాలకు ఆహ్వానించి, రాజ్యాంగ దినోత్సవం నేపథ్యంపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేసేలా అవకాశం కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం
..మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్



తూంకుంటలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్,పాల్గొన్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 26, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని, రాజ్యాంగం రూపొందించటంలో చేసిన సేవలు గొప్పవని మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంటలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు,జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రూపొందించంలో అంబేద్కర్ సేవలు అపారమైనవని అన్నారు. ప్రతి ఫౌరుడు రాజ్యాంగ విలువలను కాపాడాలని, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అద్యక్షులు డి.వెంకటేశ, మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, మాజీ సర్పంచు పి.బాలనర్సింహ్మా, కాంగ్రెస్ నాయకులు టి.మురళిగౌడ్, హరిగోపాల్, ఆర్.శ్రీనివాస్‌యాదవ్, టి.దర్శన్‌గౌడ్, మన్నె బిక్షపతి, గట్టు ప్రదీప్‌కుమార్, టిఆర్ రవీందర్‌గౌడ్, ఎం.మల్లేశ్ యాదవ్, జి.భస్వారెడ్డి, ఎ.భాస్కర్‌గౌడ్, కె.వెంకటేశ, ఆర్.శశిధర్‌రెడ్డి, ఎస్.దుర్గయ్య, ఎం.సాయికుమార్, జి.బాబు, కె.రమేశ్, ఎం.వినయ్‌కుమార్, వి.శశాంత్, ఎ.భానుచందర్, పాల్గొన్నారు.

### అలియాబాద్‌లో డాక్టర్ బిర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు..నివాళులు

**శామీర్‌పేట, నవంబరు 26, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అలియాబాద్ గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆ గ్రామ మాజీ సర్పంచు కె.కృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బుధవారం శామీ ర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామం లో మెయిన్‌రోడ్డు వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయనతో పాటు పలువురు నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచు కె.కృష్ణారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ పరిపాలనకు రాజ్యాంగాన్ని అందించిన మహానీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డితో పాటు నాయకులు మేడి మల్లేశ్, ఎం.కిష్టప్ప,వై.ఎల్లయ్య, కె.లింగం, నందుగౌడ్, పాల్గొన్నారు.


అలియాబాద్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆ గ్రామ మాజీ సర్పంచు కె.కృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులు

### భారత రాజ్యాంగాన్ని ప్రతిఒక్కరూ గౌరవించాలి

**ఘట్‌కేసర్, నవంబరు 26, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగాన్ని ప్రతిఒక్కరూ గౌరవించాలని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమిరెడ్డి పాపిరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం 76 భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిచారు. ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి భారత రాజ్యాంగం ప్రాముఖ్యను విద్యార్థులకు తెలియజేశారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నవంబర్ 26న మన దేశంలో 'సంవిధాన్ దివస్' అని పిలువబడే రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం రాజ్యాంగ పరిషత్ ద్వారా ఆమోదించిన రెండు నెలల తరువాత రాజ్యాంగం 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చిందని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, విధులు, ఆదేశిక సూత్రాలను ప్రజలు తప్పకుండా పాటించాలని జిహెచ్ఎం సూచించారు. అనంతరం భారత రాజ్యాంగాన్ని గౌరవించాలంటూ రాజ్యాంగ పీఠికపై అందరూ ప్రమాణం చేశారు.


ఘట్‌కేసర్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో రాజ్యాంగంపై ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

## కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి ఉత్సవ కమిటీ సభ్యులుగా నరేశ్‌గౌడ్

**ఘట్‌కేసర్, నవంబరు 26, ప్రభాతవార్త:** కొమురవెల్లి శ్రీమల్లిఖార్జునస్వామి దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులుగా మెరుగు నరేశ్‌గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు దేవాదాయ, ధర్మాదాయశాఖ అదనపు కమిషనర్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి శ్రీమల్లిఖార్జునస్వామి ఆలయంలో ఉత్సవాలు నిర్వహించేందుకు 12 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. 2025 డిసెంబర్ 10 నుంచి 2026 మార్చి 21 వరకు కొమురవెల్లి ఆలయంలో జరిగే సంక్రాంతి, మహాశివరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కమిటీ పనిచేస్తుందని ఏసీ ఉత్తర్వులో పేర్కొన్నారు.


నరేశ్‌గౌడ్

ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు మెరుగు నరేశ్‌గౌడ్‌ను ఆలయ ఉత్సవ కమిటీ సభ్యునిగా నియమించారు. చేర్యాల్ మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతో నరేశ్‌గౌడ్ కొమురవెల్లి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులుగా నియమించినట్లు సమాచారం. నరేశ్‌గౌడ్ గతంలో బీఆర్‌ఎస్‌పార్టీలో ఉండి అప్పటి మంత్రి చామకూర మల్లారెడ్డి సహకారంతో కీసరగుట్ట శ్రీభవానిరామలింగేశ్వరస్వామి దేవాలయ ట్రస్ట్‌బోర్డు డైరక్టర్‌గా కూడా చేశారు.


శంషాబాద్ ఎయిర్‌పోర్టులో జరిగిన మేక్ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమంలో కళాకారులు

### వైభవంగా బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**అల్వాల్, నవంబరు 26 ప్రభాతవార్త:** దేవుని అల్వాల్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలులో బాగంగా బుధవారం ద్వజారోహణ కార్యక్రమాన్ని పండితులు నిర్వహించారు. ఈ నెల 25 మంగళవారం నుంచి ప్రారంభమైన ఉత్సవాలు పది రోజులు పాటు సాగనున్నాయి. ఆలయ వంశపారంపర్య చైర్మన్ రాజగోపాల్ సైయించార్, ఆలయ ఈఓ వీరేశం పాల్గొన్నారు.




రాజ్యసభసభ్యులు కోవ లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఘట్‌కేసర్ నాయకులు

### సమస్యలపై ఎంపి లక్ష్మణ్‌కు నాయకుల వినతి

**ఘట్‌కేసర్, నవంబరు 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో రైల్వే, జాతీయరహదారి విషయమై నాయకులు రాజ్యాసభ సభ్యులు డాక్టర్ కోవ లక్ష్మణ్‌ను కలిశారు. బస్‌టెర్మినల్ సమీపంలో ప్రయాణికులు రైలు పట్టాలు దాటేందుకు ఫుట్‌ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, రైల్వేస్టేషన్ ఆధునీకరణ, ఎంఎంటిఎస్ రైళ్లు పెంచాలని. లింగంపల్లి రైలును వయా సికింద్రాబాద్ మీదుగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ఎంపీని కోరగా ఆయన సికింద్రాబాద్ దక్షణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు ఫోన్ చేసి విషయాన్ని తెలియజేయగా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

బైపాస్ రహదారి పాత డిజైన్ ప్రకారం మైసమ్మగుట్ట వద్ద అండర్‌పాస్ నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేయగా ఎన్‌హెచ్ఏఐ అధికారికి ఎంపీ లక్ష్మణ్ ఫోన్ చేసి పాత నమునా ప్రకారం చేయాలని సూచించారు.

# ఘనంగా సుబ్రహ్మణ్య షష్ఠి


స్వామి వారికి అభిషేకం చేస్తున్న భక్తులు

**షాద్‌నగర్, నవంబరు 26, ప్రభాతవార్త :** శివ మారుతి గీత అయ్యప్ప దేవాలయంలో సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని సుబ్రహ్మణ్య స్వామికి విశేష పంచామృతాభిషేకం సహస్ర పుష్పార్చన మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు గుప్త లక్ష్మీ దంపతులు రేటికల్ నందీశ్వర స్వామి మీనా దంపతులు దాస కృష్ణయ్య పద్మావతమ్మ దంపతులు, రాజశేఖర్ రెడ్డి, ఒగ్గు కిషోర్ మిరియాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్‌లో ఘనంగా సుబ్రమణ్యషష్ఠి పూజలు

**ఘట్‌కేసర్, నవంబరు 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని శ్రీదండ్లగడ్డ ప్రసన్న వీరాంజనేయస్వామి దేవాలయంలో బుధవారం 'సుబ్రమణ్యషష్ఠి' పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రమణేశ్వరస్వామికి పంచామృతములతో విశేష అభిషేకం చేశారు. అర్చకులు స్వామికి అలంకారం, మంగళహారతి సమర్పించి భక్తితో వేడుకున్నారు. ఆలయ చైర్మన్ కొంతం రాంరెడ్డితో పాటు సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు.


సుబ్రమణ్య స్వామి అభిషేక పూజలో పాల్గొన్న భక్తులు